వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

- డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

సూర్యాపేట సిటీ, ఫిబ్రవరి 25 : గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. ఆదివారం సూర్యాపేటలోని పోలీస్ భరోసా సెంటర్‌లో సువెన్ ట్రస్టు ఆధ్వర్యంలో జనతా ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు వైద్య శిబారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బాషామియా, లింగానాయక్, డాక్టర్ చంద్రశేఖర్, సువెన్ జనరల్ మేనేజర్ ప్రొడక్షన్ ఎంవీ రమణ, జీఎం మెయింటనెన్స్ జగపతిరాయుడు, ఏజీఎం సుధాకర్, ఈహెచ్ఎస్ మేనేజర్ పీవీ రమణ, హెచ్ఆర్ మేనేజర్ సురేశ్, క్వాలిటీ మేనేజర్ రమణ, ఏజీఎం అడ్మినిస్ట్రేషన్ సీహెచ్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ డీవీఎస్ శేషగిరి, పీఆర్ఓ సైదులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికభావంతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్


పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం, ఫిబ్రవరి 25 : ఆధ్యాత్మిక భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పసునూరులో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ నిర్వహించిన గంగదేవమ్మ పండుగలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలంతా పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ నీతయ్య, ఎంపీటీసీ కేతిరెడ్డి లత, తునికి సాయిలు, ఆలయ పూజారి చంద్రయ్య, రమేశ్, యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

సంత్ నిరంకారీ ఆధ్వర్యంలో స్వచ్ఛ జల్ -స్వచ్ఛ మన్

సంత్ నిరంకారీ సభ్యులతో కలిసి మినీ ట్యాంక్‌బండ్ పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ తదితరులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 25 : సమాజంలో సంత్ నిరంకారీ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సంత్ నిరంకారీ గురువు బాబా హరదేవ్‌సింగ్ మహారాజ్ జన్మదినం పురస్కరించుకొని అమృత్ సేవా ప్రాజెక్టు స్వచ్ఛ జల్-స్వచ్ఛ మన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ సద్దుల చెరువు పరిసరాలను పరిశుభ్రం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంత్ నిరంకారీ ముఖి కడారు సరళానర్సింహారెడ్డి, కౌన్సిలర్ చింతలపాటి భరత్‌మహాజన్, సంత్ నిరంకారీ సభ్యులు విద్యాసాగర్, రమాదేవి, మధుసూదన్‌రెడ్డి, శకుంతల, రాజేశ్, అరుణ, నిర్మల, కిరణ్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.2.5 కోట్లలో రూ.20 లక్షలతో మండల కేంద్రంలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వీధులను సీసీలుగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, నాయకులు ముత్యాలు, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, అఖిల్, భాస్కర్, సైదులు, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

మద్దిరాలలో..

మద్దిరాల, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ మార్త అనితాక్రిష్ణమూర్తి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, లింగయ్య, కృష్ణ, చలం, కాశయ్య, శేఖర్, రమేశ్, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కీతవారిగూడెంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : శివరాత్రి సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కీతవారిగూడెంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు వంగాల మహేశ్, ఉల్లి అరుణ, ముత్తవరపు శైలజ, చల్లా నర్సింహారావు, జాస్తి శివరామకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TO-LET
★హుజూర్ నగర్, మెయిన్ రోడ్ నందు 6 షాపులు రెంటుకు కలవు. ఈ ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు. సెల్: 8121841370.
NT-311624

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మడి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | హుజూర్: 9182777638

కనులపండువగా యోగానంద లక్ష్మీనరసింహుడి కల్యాణం

అర్వపల్లి : పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

అర్వపల్లి, ఫిబ్రవరి 25 : అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించా రు. సంప్రదాయ పూజ లు, పండితుల వేదపఠనం, పూజారుల మం త్రోచ్ఛారణలు, సన్నా యి బృందం రాగాలాపన, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ప్రారంభమైన కల్యాణతంతు ఆదివారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. తొలుత లక్ష్మీనరసింహస్వామిని అశ్వవాహనంపై భూదేవి, శ్రీదేవిలను పల్లకీలో అర్వపల్లి వై జంక్షన్ వరకు తీసుకెళ్లారు. అనంతరం ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత స్వామి, అమ్మవార్లను కల్యాణ వేదికపైకి తీసుకొచ్చారు. కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరుగకుండా ఎస్ఐ మహేంద్రనాథ్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. రామ్‌కో సిమెంట్స్ వారు 1.50లక్షల విలువైన లైటింగ్ బోర్డును ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి రథోత్సవంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందాచార్యులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనూరాధ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మోరపాక సత్యం, రమేష్, నజీర్, శ్రీనివాస్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు రత్నం, లక్ష్మాజీ పాల్గొన్నారు.

రాములోరి కల్యాణం

హుజూర్‌గనర్ : పట్టణ పరిధిలోని ఫణిగిరిగట్టు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో కీలకమైన స్వామివారి కల్యాణం ఆదివారం కనుల పండువగా జరిగింది. దేవాదాయ శాఖ నుంచి ఈఓ గుజ్జుల కొండారెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కంకణధారణ అనంతరం మాంగళ్యధారణ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అర్చకులు దామోదరాచార్యులు, కృష్ణమాచార్యులు, జగన్నాథాచార్యులు, కృష్ణమోహన్, రంగభట్రాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రియుడితో కలిసి దివ్యాంగుడిని హత్యచేసిన భార్య

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలో ప్రియుడితో కలిసి దివ్యాంగుడిని భార్య హతమార్చింది. బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. వారు కేసు నమోదు చేశారు. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెర్వు పాత పోలీస్‌స్టేషన్ బజార్‌కు చెందిన దివ్యాంగుడు నేర్నకంటి వీరగోపయ్య(35)కు కోదాడ మండలం గణపవరానికి చెందిన వీరకుమారితో ఏడేండ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. ఈ క్రమంలో ఆదివారం తెల్లారేసరికి వీరగోపయ్య మృతి చెందాడు. గుండెపోటుతో చనిపోయి ఉండవచ్చని భార్య చెప్పడంతో తొలుత బంధువులు నమ్మారు. అంత్యక్రియలకు సిద్ధమవుతుండగా మృతదేహం మీద గాయాలు కనిపించడంతో బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివాహేతర సంబంధంతోనే వీరగోపయ్యను చంపారని బంధువులు ఆరోపించారు. మృతుడి సోదరి రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వీరకుమారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి చంపినట్లు అంగీకరించింది. ప్రియుడు పరారీలో ఉండగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మార్చి 10న బహుజన మహాసభ రాష్ట్ర మహాసభలు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 25 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మార్చి 10న బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సంఘం నాయకులు కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేతేపల్లి శ్రీను, ఏడుకొండలు, మల్లయ్య, శ్రీను, వెంకన్న, బాబునాయక్ పాల్గొన్నారు.

విజయోత్సవంలో పాల్గొన్న నూతన కార్యవర్గం

వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా వేణు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 25 : సూర్యాపేట మున్సిపల్ వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా చెరుకు వేణు ఎన్నికయ్యారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గుండు నాగరాజు, కోశాధికారిగా పతాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గాన్ని వాటర్ సప్లయ్ వర్కర్స్ సన్మానించారు. అనంతరం రంగులు చల్లుకొని విజయోత్సవం జరుపుకొన్నారు. కార్యక్రమంలో వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సందనబోయిన రాములు, మున్యానాయక్, సమ్మి, సందీప్, సురేందర్, రాజు, భాస్కర్, నాగరాజు, సోమమ్మ, బలరాం, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

పరిశ్రమ వద్దని గ్రామస్తుల ఆందోళ

చింతలపాలెం, ఫిబ్రవరి 25 : కొత్త పరిశ్రమలను తమ గ్రామంలో నెలకొల్పవద్దని దొండపాడు గ్రామస్తులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ప్రస్తుత పరిశ్రమల ద్వారా వెలువడుతున్న విషవాయువులతో అనేక జబ్బులకు గురవుతున్నామని, మరో పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రైవేట్ పరిశ్రమ శంకుస్థాపనకు మంత్రులు రావడం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమ నిర్మాణం అడ్డుకునేందుకు ఎంతకైనా తెగిస్తామన్నారు. సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, శ్రీను, గోపి, బాలాజీ, వేణు, శేషు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 25 : విద్యార్థుల్లోని సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 22 సెంటర్లలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. తాళ్ల వినయ్, యాతాకుల ప్రవీణ్, మేడి గోపీకృష్ణ, బ్రహ్మం, జ్యోత్స్న, సైదాని, సాయి, తరుణ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నూతనకల్, ఫిబ్రవరి 25 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వాలి

- సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ డిమాండ్ చేశారు. మండలంలోని మంగాపురంలో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 30 లక్షల కుటుంబాలకు ఇంటిస్థలాలు లేవని, దాని ఆధారంగా అందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో రాచమల్ల రామస్వామి, పంతులు, లాలు, నిర్మల, సైదమ్మ, లక్ష్మి, పద్మ, నాగయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 25 : జర్నలిస్టులు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దండ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు తమ హెల్త్‌కార్డు ద్వారా ఎంత పెద్ద రోగమైనా పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు రెహనా, సంతోష్, వాసు, ఆర్గనైజర్ ఖలీల్ పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణం

మఠంపల్లి : స్వామి, అమ్మవార్ల రథోత్సవం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 25 : మండలంలోని కందిబండలో కొలువైన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అర్ధ రాత్రి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వేదికపై చేర్చి అర్చకులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహిళా కబడ్డీ పోటీల్లో వైజాగ్ జట్టు ప్రథమ, విజయనగరం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పొనగండ్ల రామిరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, ఎంపీటీసీ పుష్ప, ఎస్ఐ పరమేశ్, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడి బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం గ్రామ పురవీధుల్లో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యజ్ఞాచార్యులు, సాయికుమారాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కరువుకు కారణం కాంగ్రెస్సే..

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 : సాగర్ ఆయకట్టు పరిధిలో కరువుకు కారణం కాంగ్రెస్సేనని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమకు ఉన్న నీటి వనరులను ఆధారంగా చేసుకుని వేల ఎకరాల్లో వరి సాగు చేశారని, మరో 20 రోజుల్లో పంట చేతికందనుండగా బోర్లు, బావుల్లో నీరు అడుగంటి రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. ఈ తరుణంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర భారీ, నీటిపారుదల శాఖ మంత్రిగా కొనసాగుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగర్ నీటిని విడుదల చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 490 అడుగుల డెడ్ స్టోరేజ్‌లోనూ పంటకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకున్నట్లు గుర్తుచేశారు. కానీ, నేడు నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో 518 అడుగుల నీటి మట్టం ఉన్నప్పటికీ నీరు ఇయ్యాలన్న ఆలోచన చేయకపోవడం వారికి రైతులపై ఉన్న ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధను అర్థం చేసుకుని వెంటనే సాగు, తాగునీటి అవసరాలకు సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మణ్ మాదిగ

మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చారజి లక్ష్మణ్‌మాదిగ

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 25 : ఈ నెల 27న సూర్యాపేటలోని పద్మశాలి భవన్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించనున్న మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లేటి లక్ష్మణ్‌మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, యువసేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, పట్టణాధ్యక్షుడు కనుకు ప్రశాంత్, రాజేశ్, పాల్వాయి భరత్, గోపి, చిరంజీవి పాల్గొన్నారు.

బీఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కమిటీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : బహుజన సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ నూతన కమిటీని ఆదివారం ఎంపిక చేసినట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్ తెలిపారు. అధ్యక్షుడిగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా నందిగామ గోవింద్, ఉపాధ్యక్షుడిగా అమరారపు వెంకటేశ్, కోశాధికారిగా మేరిగ మట్టపల్లి, కార్యదర్శులుగా తక్కెళ్ల నాగార్జున, అమరారపు సతీశ్, బీవీఎఫ్ కన్వీనర్‌గా పోలె వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్‌గా యడవెల్లి కృష్ణవేణిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్ అంబేద్కర్, మహిళా కన్వీనర్ వెంపటి నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగు ఉపేందర్, నేరేడుచర్ల పట్టణాధ్యక్షుడు కర్రి సతీశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పెదపంగు సురేశ్‌బాబు, విజయ్, శ్రీనివాస్, సల్మాన్‌రాజు పాల్గొన్నారు.

టీఎంఏ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై హర్షం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 25 : తెలంగాణ మీడియా అకాడమీ(టీఎంఏ) చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై టీయూడబ్ల్యూజే గ్రామీణ విలేకరుల రాష్ట్ర కమిటీ సభ్యుడు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, జిల్లా ఉపాధ్యక్షుడు టీఎన్ స్వామి ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, SR నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బ